# వేతన సవరణ కోసం సమైక్య పోరాటం!

## ఎన్ఎఫ్టిఇ సెక్రటరీ జనరల్ మరియు బిఎస్ఎన్ఎల్ వర్కర్స్ ఎలయన్స్ కన్వీనర్ కా॥ ఎన్.టి. సజ్వానీకి బిఎస్ఎన్ఎల్ఇయు జనరల్ సెక్రటరీ కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి విజ్ఞప్తి

## (లెటర్ నెం. బిఎస్ఎన్ఎల్ఇయు/103 (జెంఫ్) తేది 4.5.2009)

ప్రియమైన కామ్రేడ్,

మీరు రాసిన లెటరు (నెం. టిఎఫ్-38/3, తేది 25.4.2009) అందినది. ఇందుకు మీకు ధన్యవాదాలు. మెరుగైన వేతన సవరణ కోసం సమైక్య పోరాటానికి మీరు చేసిన ప్రతిపాదనను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. 'ఐక్యత మరియు పోరాటం' అనే కార్మికవర్గ నినాదాన్ని దృఢంగా విశ్వసించే సంస్థ బిఎస్ఎన్ఎల్ఇయు. వేతన సవరణ కోసం సమైక్య కార్యాచరణ కోసం చాలాకాలం క్రితమే మీ యూనియన్‌కు బిఎస్ఎన్ఎల్ఇయు విజ్ఞప్తి చేసింది. వేతన ఒప్పందంపై సంతకం చేసే హక్కు ఇస్తేనే చర్చలలో, కార్యాచరణలో కలిసి వస్తామని ఎన్ఎఫ్టిఇ ప్రతిపాదించినందున ఈ ప్రయత్నం సఫలం కాలేదు.

కోల్ ఇండియా లిమిటెడ్‌లో మినహా ఏ ప్రభుత్వరంగ సంస్థలో కూడా వేతన ఒప్పందం ఇంతవరకూ జరగలేదనే సంగతి మీకు తెలిసిందే. కానీ, రెండవ పిఆర్‌సి రిపోర్టు ప్రకారం ఎగ్జిక్యూటివ్స్‌కు వేతన సవరణ ఇప్పటికే అమలు జరిగినందున బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్‌లో అలజడి నెలకొన్నది.

వేతన సవరణ కాలపరిమితి పది సంవత్సరాలు మరియు 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ నాన్-ఎగ్జిక్యూటివ్స్ వేతన సవరణ విషయంలో బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఇప్పటికే ప్రతిపాదించిన సంగతి మీకు తెలిసిందే. కానీ బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. కాబట్టి, నాన్-ఎగ్జిక్యూటివ్స్ ఐక్యపోరాటం లక్ష్యం మేనేజిమెంటు ఇప్పటికే ప్రతిపాదించిన దానికన్నా అధికంగా ప్రయోజనం సాధించేదిగా వుండాలని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

వేతన సవరణ కాలపరిమితి ఐదు సంవత్సరాలకు మించకూడదనే విషయంలో బిఎస్ఎన్ఎల్ఇయు దృఢంగా వున్నది. వేతన సవరణ కాలపరిమితిని పది సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు తగ్గించింది, ప్రభుత్వ దయాదాక్షిణ్యం వలన కాదు. ప్రభుత్వరంగ సంస్థల ట్రేడ్ యూనియన్లు సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడి దీనిని సాధించటం జరిగింది. సిపిఎస్‌టియులో ఎన్ఎఫ్టిఇ కూడా ఒక భాగమే. కాబట్టి, పోరాడి సాధించుకున్న ఈ హక్కును తిరస్కరించేందుకు బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటును మనం అనుమతించకూడదు.

తాను ప్రతిపాదించిన 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఇచ్చినదానితో సమానమని ప్రచారం చేసి నాన్-ఎగ్జిక్యూటివ్స్‌ను తప్పు దారి పట్టించేందుకు మేనేజ్‌మెంటు ప్రయత్నిస్తున్నది. కానీ ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్స్‌కు 55 శాతం నుండి 72 శాతం వరకూ ఫిట్‌మెంట్ లభించింది. ఇదే విధమయిన ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు మేనేజిమెంటు తిరస్కరించటానికి తగిన కారణం లేదని బిఎస్ఎన్ఎల్ఇయు దృఢంగా నమ్ముతున్నది.

కాబట్టి ఈ రెండు సమస్యలపై అనగా, వేతన సవరణ కాలపరిమితి మరియు ఫిట్‌మెంట్ బెనిఫిట్‌పై ఉమ్మడిగా మనం ఒక అవగాహనకు వస్తేనే ఐక్య కార్యాచరణ సాధ్యమవుతుంది.

వేతన ఒప్పందంపై సంతకం చేయాలనే మీ అభిప్రాయానికి సంబంధించి, కొన్ని వాస్తవాలు మీ దృష్టికి తీసుకురాదలుచుకొన్నాను. 2002 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్‌లో వేతన ఒప్పందం జరిగినప్పుడు ఏ యూనియన్‌కూ

గుర్తింపు లేదు. కాబట్టి అన్ని యూనియన్లూ ఒప్పందంపై సంతకాలు చేశాయి. కానీ అటువంటి పరిస్థితి నేడు లేదని మీరు అంగీకరిస్తారని అనుకుంటున్నాను. ఇంతేగాక, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం మేనేజిమెంటు, గుర్తింపు యూనియన్‌తోనే ఒప్పందంపై సంతకం చేయాలి. కోల్ ఇండియాలో పరిస్థితి వేరు. అందులో పది కన్నా ఎక్కువ కంపెనీలున్నాయి. కాబట్టి ఈ కంపెనీలన్నంటినీ సమన్వయం చేసే ఉన్నత సంస్థ అయిన కోల్ ఇండియాతో ఐదు సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు ఒప్పందం చేసుకున్నాయి. కానీ బిఎస్ఎన్ఎల్‌లో పరిస్థితి పూర్తిగా ఇందుకు విభిన్నంగా వున్నది. అయినప్పటికీ, కార్మిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఈ విషయంలో ఒక మధ్యేమార్గాన్ని కనుగొనే విషయంపై చర్చించేందుకు బిఎస్ఎన్ఎల్ఇయుకి అభ్యంతరం లేదు.

ప్రమోషన్ పాలసీని బిఎస్ఎన్ఎల్ బోర్డు ఇప్పటికే ఆమోదించి డిఓటి ఆమోదానికి పంపించింది. ఈ పాలసీలో ఏ మార్పుల కోసమైనా ప్రయత్నించాల్సింది ఇది అమలులోకి వచ్చిన తరువాతనేనని మా యూనియన్ దృఢ అభిప్రాయం.

19, 20 తేదీలలో రెండు రోజుల సమ్మెకి బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక ఇప్పటికే నోటీసునిచ్చింది. అతి తక్కువ ఇంటరిమ్ రిలీఫ్‌ను ఏకపక్షంగా ప్రకటించి మేనేజిమెంటు అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నందున మనము ఈ సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతయినా వుంది. ఈ సమ్మెలో బిఎస్ఎన్ఎల్ వర్కర్స్ ఎలయన్స్ పాల్గొనాలని, భవిష్యత్తులో ఐక్య కార్యాచరణకు ఇది నాంది కావాలని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభినందనలతో

**వి.ఎ.ఎన్. నంబూదిరి**

ప్రధాన కార్యదర్శి

బిఎస్ఎన్ఎల్ఇయు

**మే 19, 20 సమ్మెలో సమైక్యంగా పాల్గొనాలని కోరుతూ**
**అన్ని యూనియన్లకు కా॥ నంబూదిరి, 5.5.2009న లెటరు రాశారు.**